# మధ్యతరగతి మందహాసం

(నాటిక)

## జంధ్యాల



ఇందులోని పాత్రలు:

పార్వతి - నటరాజు భార్య
నటరాజు - మధ్యతరగతి కుటుంబీకుడు
భైతన్యమూర్తి - ఇంటియజమాని
మూర్తి - పెద్దల్లుడు
ప్రసాద్ - రెండో అల్లుడు
రావ్ - మూడో అల్లుడు
రాఘవ - నటరాజు స్నేహితుడు
వెంకటేశ్వర రావు - నటరాజు స్నేహితుడు

అది ఓ మధ్య తరగతి గృహస్థు ఇల్లు. సామాన్యమైన రంగాలంకరణ. స్టేజీ మీద ప్రేక్షకులకు అభిముఖంగా ఓ స్టీల్ బీరువా మాత్రం అవసరం. మూడు నాలుగు కుర్చీలు, బట్టల స్టాండ్ వంటి సామాన్లు చాలు. - తెర లేచేసరికి నటరాజు చేతిలో ఓ పెద్ద పొట్లంతో హడావుడిగా వచ్చాడు.

**నట:** ఏమేవ్.... పార్వతీ! రారా... త్వరగా రా...

(పార్వతమ్మ వచ్చింది.)

**పార్వ:** ఏమిటండీ ఆ హడావుడి? అవతల మీ కిష్టమని గారెలొండుతున్నాను.

(భైరవమూర్తి ఒక్క ఉదాటున లోపలకి వచ్చాడు.)

**భైర:** అనుకున్నాను పార్వతమ్మగారు! వాసన రాగానే అనుకొన్నాను. ఏ పెసర పునుగులో అయితే మా పెరటి గుమ్మం దాకానే వాసన వచ్చేది - గారెలొండుతున్నారు కాబట్టే మా గది గుమ్మం దాకా వాసనొచ్చింది. గారెలంటే నాకు పంచప్రాణా లనుకోండి. నా చిన్నప్పుడు...

**నట:** ఫ్లాష్ బ్యాకా?

**భైర:** అవును - ఎస్.ఎస్.యల్.సి. చివరి పరీక్ష - ఇంట్లో అమ్మ గారెలొండుతోంది. పరీక్షకు ఆలస్యమైతే అయింది పొమ్మని ఇంట్లో కూచుని రెండు పుంజీల గారెలు తిని మరీ వెళ్లాను.

**నట:** పరీక్ష కూడా గారే ఆకారం అయి పోయుంటుంది. (చేత్తో సున్నా చుడుతూ అన్నాడు)

**భైర:** అది వేరే విషయమనుకోండి. - పని మీదున్నట్టున్నారు - నేనట్టే డిస్ట్రబ్ చేయను. పార్వతమ్మ గారూ! శాంపిల్‌కి ఓ డజను గారెలు పొట్లం కట్టివ్వండి వెళ్లి పోతాను.

**నట:** 'ప్రథమ కబళే మక్షి కాపాత' అంటే ఇదేనే పార్వతి - ఇంకా ఏమీ ప్రారంభం కాలేదు, భైరవ మూర్తి గారు వాలి పోయారు - ఇల్లు గల ఆసామి

- తప్పదు కదా ఇచ్చి పంపు.

(పార్వతి లోపలి కెళ్లింది.)

**నట:** అయ్యా! భైరవ మూర్తి గారు! తమ జననీ జనకులు ఎక్కడుంటారు?

**భైర:** ఖరగ్‌పూర్‌లో మా తమ్ముడింట్లో ఉంటారు నటరాజుగారూ. ఏం?

**నట:** ఏం లేదు. ఆ ఆది దంపతులు ఎప్పుడైనా మీ ఇంటికొస్తే నాక్కాస్త కబురు చెయ్యండి.

**భైర:** ఎందుకని?

**నట:** వాళ్ల కాళ్లు కడిగి తీర్థం పుచ్చుకుందామని.

**భైర:** నన్ను కన్నందుకంటారా?

**నట:** కాదు -మీకు భైరవ మూర్తి అని పేరు పెట్టినందుకు. మీ ముక్కే ముక్కు భైరవమూర్తి గారూ! మూడు యొజనాల దూరం నుంచి కూడా పిండి వంటల వాసన పట్టేయగల మహిమాన్వితమైన ముక్కు.

**భైర:** థ్యాంక్యూ.... మీరలా పొగిడేస్తుంటే నాకు సిగ్గేస్తుంది సుమండీ!

**నట:** కొంతమంది అన్నం తినే ముందు పోయిన పెద్దల పేరుతో ఓ ముద్ద పిండం తీసి పక్కన పెడ్తారు చూశారూ - అలా మా ఇంట్లో చేసుకున్న పిండి వంటల్లో మొదటి వాయ మీకు వాయనం ఇచ్చుకోగలగడం మా అదృష్టం భైరవమూర్తి గారూ! పాత చెక్క బీరువాకి చెద పట్టినట్టుగా ఆ అదృష్టం మాకు పట్టింది.

**భైర:** ఏమిటో మీకు నా మీదున్న గౌరవాభిమానాలు అటువంటివి.

**పార్వ:** ఇందండీ....

**భైర:** థ్యాంక్సమ్మా!

**నట:** ఇది అపాత్ర దానం భైరవమూర్తి గారూ! అంటే పాత్రతో సహా కాదని. గిన్నె మాత్రం తిరిగి పంపండి.

**భైర:** ఎంతమాట! ఇట్టే పంపెయ్యనూ!

(వెళ్లి పోయాడు).

**నట:** ఛ! కుక్క పీనుగ! మూడంతా చెడగొట్టాడు.

**పార్వ:** ఏమైందండీ? బ్యాంక్ కెళ్లిన పని అయిందా?

**నట:** అయింది పార్వతీ - ఇదుగో రెండు లక్షల రూపాయలు. ఇరవై పదివేల కట్టలు - రెండు వేల వంద రూపాయల నోట్లు. ఇంత డబ్బు ఒక్కసారిగా నా జన్మలో ముట్టుకోలేదనుకో - బ్యాంక్ కౌంటర్‌లో నుండి నోట్లు తీసుకొంటూంటే చేతులొణికాయ్!

**నట:** ఇది నా ముప్పైయ్ ఆరేళ్ల శ్రమ ఫలితం పార్వతీ! గడ్డ కట్టిన నా స్వేద బిందువుల రూపమిది. ఈ పి.ఎఫ్. డబ్బు తీసుకొని ఇంటి కొచ్చి దీన్ని నీ చేతుల్లో పెట్టి నీ కళ్లల్లో మెరిసే ఆనంద భాష్పాలను కళ్లారా చూద్దామన్న కొండంత ఆశతో వచ్చాను - వచ్చీ రాగానే కుక్క ముక్కు ప్రత్యక్షం.

**పార్వ:** పోన్లెండి... ఇల్లుగలయాన - ఆయన కుండాలిగాని మనమేం అనగలం ? ఒక్కసారి పొట్లం ఇట్టివ్వండి....

(అందుకుని కళ్లకద్దుకుంది.)

**పార్వ:** శ్రీ మహాలక్ష్మి! అమ్మా తల్లి!

(బీరువా తాళాలు తీసి లోపల పెట్టి తాళం వేసింది.)

**నట:** ఇన్నేళ్ల మన కాపురంలో తిరుపతి తప్పించి నిన్నొక్క పుణ్యక్షేత్రానికి కూడా తీసుకెళ్లలేకపోయాను. మూడు దశాబ్దాల సంపాదనంతా ముగ్గురు అల్లుళ్ల కాళ్లు కడగడానికే ఖర్చయి పోయింది. ఇహ ఇప్పట్నుంచి చూసుకో పార్వతీ... కాశీ, రామేశ్వరం, హరిద్వారం, ఋషికేశం.. ఆ డబ్బంతా ఖర్చు అయేదాకా పుణ్యక్షేత్రాలు తిరగడమే పని.

**పార్వ:** అలాగే.. ఏమండీ! చిన్నప్పట్నుంచీ నాకో తీరని కోరికుందండీ .

**నట:** ఏమిటో అది?

**పార్వ:** వడ్డాణం పెట్టుకోవాలని. వద్దులెండి - చిన్నప్పుడైతే నడుం రోకలిలా ఉండేది. కొద్ది బంగారం సరిపోయేది. ఇప్పుడు నడుం రోలంత అయింది - బోల్డు బంగారం కావాలి - వద్దులేండి...

## పాపాయి జోల



**జయప్రభ**

**పం**ట మడి గట్టున
పారిజాతపు వాన
గోరింట గుబురులో
కోరి పట్టిన తేనె

పూచి కాచిన సెనగ
పొన్న పున్నాగ
మరుమల్లె చామంతి
మనసైన బంతి

రాత్రి కొన కొమ్మపై
నక్షత్ర మాలిక
ఊయెలా డోలిక
పసి గోరువంక

చిలికి తీసిన వెన్న
మావిళ్ళ గున్న
చిన్నారి పాపాయి
జాజుల్ల దిన్నె

పొగమంచు తొలిఝాము
చలిమంట వాకిలి
పొదరింట నిదురించు
నెలవంక జాబిలి

అన్నిటా మిన్నగా
ఆటలుప్పొంగ
అమ్మవడి చేరింది
ఆకాశ గంగ

**(ఆడపిల్లలని "ప్రేమతో" పెంచమంటూ... తెలుగింట అమ్మానాన్నలకీ.... ఆబాల గోపాలానికీ.... కానుకగా ఈ పద్యం)**

(నటరాజు కళ్లు చెమర్చాయి - కళ్లు తుడుచుకున్నాడు.)

**నట:** పిచ్చి పార్వతీ - కొనుక్కోవే... రోలంత కాదు నీ నడుం రోడ్డు రోలరంతైనా సరే - ఐ డోంట్ కేర్... రిటైరయ్యేంత వరకు నేను గొడ్డు చాకిరీ చేసిన దానికి ప్రతి ఫలమే ఇది! ఇన్నేళ్లు నాతో అష్టకష్టా లనుభవించిన నా సగభాగం ఈ అల్ప సంతోషాన్ని కోరుకుంగటే కాదనే మూర్ఖుణ్ణి కానే నేను. కొనుక్కో - వడ్డాణం కొనుక్కో. నేనూ ఓ చిన్న మోటర్ సైకిల్ తీసుకుంటా - దాని మీద ని న్నెక్కించుకుని ఊరంతా తిప్పాలని బహు సరదా నాకు!

(పోస్ట్ అన్న కేకతోపాటు మూడు కార్డులు వచ్చి పడ్డాయి.)

**నట:** ఇదేమిటోయ్... ఒక్కసారే మూడు కార్డులొచ్చాయి.

(అంటూ లేచాడు - కార్డులు చదవడం ప్రారంభించాడు. పార్వతమ్మ లోపలికెళ్లి వచ్చింది.)

**నట:** పార్వతీ! నా మోటర్ సైకిల్ క్యాన్సిల్ .

**పార్వ:** ఏమిటండీ!

**నట:** వస్తోందిగా ఉగాది - ఆ పండుగ కంటే ఓ దండుగ మనింటికి ముందొస్తుంది - అదేనే పెద్ద అల్లుడొస్తున్నాడు.

(రెండవ కార్డు చదివాడు)

**నట:** పార్వతీ! నీ వడ్డాణం క్యాన్సిల్ .

**పార్వ:** ఎందుకని?

**నట:** రెండో జామాత కూడా దిగబడు తున్నాడు.

(మూడో కార్డు చదివాడు)

**నట:** పార్వతీ! కాశీరామేశ్వరాలు క్యాన్సిల్.


**పార్వ:** అదేం?

**నట:** శనేశ్వరం మనింటి కొస్తూంటే రామేశ్వరం ఎలా వెళ్లగలమే! మూడో దశమ గ్రహం కూడా వాలిపోతుంది.

**పార్వ:** అల్లుళ్ళొస్తున్నారా? ఈ సారైనా వాళ్ల అమ్మాయిల్ని, పిల్లల్ని తీసుకొస్తున్నారా?

**నట:** తీసుకు రారే... టిక్కెట్టు ఖర్చు వాళ్ల పెట్టుకోవాలి కదా! అందుకని తీసుకు రారు. అసలు పండుగలకి, పబ్బాలకి అల్లుళ్లని ఆహ్వానించే సంప్రదాయం ఎందుకొచ్చిందో తెలుసే! ఆ మిషతో దూరమైపోయిన కూతుళ్లని కళ్లారా చూసుకొని ఆనందించొచ్చనే ఆశతో. వీళ్ల ముగ్గురూ వాళ్ల పెళ్లాలని వాళ్లిళ్లల్లో వదిలేసి వీళ్లు మాత్రం టింగురంగా అంటూ దిగుతారట. ఇంకా ఏం రాశారో తెలుసా? నేను రిటైరైపోయానని, పి.ఎఫ్. డబ్బు డ్రా చేసుకుంటున్నానని తెలిసిందని రాస్తూ పెద్దల్లుడికి ఎ.సి. మిషన్ కావాలట, రెండవ వాడికి రిఫ్రిజిరేటర్ కావాలిట, మూడో వాడికి ఖరీదైన మోటార్ సైకిల్ కావాలిట - ఆర్డర్లు జారీ చేశారు. ఆర్డర్లు!

**పార్వ:** పోన్లెద్దురూ! వాటి వల్ల సుఖ పడేది మన పిల్లలే కదా! కొని పెడదాం.




**నట:** ఏమిటి కొని పెడదాం? వాళ్ల కవి కొని పెడితే మన చేతికి మిగిలేది చిప్ప, కర్ర మాత్రమే-

**పార్వ:** నాకు వడ్డాణం అక్కర్లేదు. ఈ వయసులో కాశీ, రామేశ్వరాలు తిరగలేను. వాళ్లడిగినవి కొని ఇచ్చేయ్యండి. దాని కయ్యేంత డబ్బు మీరిన్నేళ్లూ నాటకాల మీద తగలేశారు కదా!

**నట:** పార్వతీ... నాటకాల గుర్చి హేళనగా మాట్లాడకు. నాకున్న వ్యసనం అదొక్కటే. ఆ ఖర్చు కోసం ఓవర్ టైం చేసి సంపాదించేనే గానీ, నా జీతం నుంచి రూపాయి తియ్యలేదు. అసలు అల్లుళ్లకి ఇప్పుడెందుకివ్వాలి నేను? ఒక్కో అల్లుడికి పెళ్లి సందర్భంలో అడిగినంత కట్నం రొక్కంగా ఇచ్చాను. ఘనంగా లాంఛనాలు అందజేశాను. పెళ్లయిన కొత్తల్లో అయిదారేళ్లు వచ్చిన ప్రతీ పండక్కి స్కూటర్లనీ, టేప్ రికార్డర్లనీ, మిక్సీలని.... ఎన్ని కొని బెట్టాను? కూతుర్ని చేసుకున్న భాగ్యానికి గాను మామ అనే వెన్నెముక లేని వెధవ జీవిత పర్యంతం అల్లుడు గారి గొంతెమ్మ కోర్కెలన్నీ తీర్చి అడుగులకి మడుగులొత్తాను... ఆహా... మామ కుంకే కొని పెట్టాలి! వళ్లు మండిపోతోంది నాకు. నో... ఇన్నేళ్లు నా సంపాదనంతా వాళ్లకే నైవేద్యం పెట్టాను. ఇది నా చేతి కందే చివరి సంపాదన - ఇక పైసా రాబడి ఉండదు నాకు. దీన్ని నా ఇష్టమైన రీతిలో ఖర్చు పెట్టుకుంటాను. పిచ్చిదానా! ఉన్న డబ్బంతా అల్లుళ్లకే ఊడ్చి పెడితే రేపు మనం హరీ మంటే మన అనాధ ప్రేతాలవైపు ఎవరూ కన్నెత్తి కూడా చూడరే. మున్సిపాలిటీ బండిలో ఈడ్చుకుపోయి ఊరి చివర పారేస్తారు. అందుకే ఈ డబ్బు వాళ్ళకి పెట్టను గాక పెట్టను.

(భైరవమూర్తి దూసుకొచ్చాడు.)

**భైర:** ఊరికే అలా అంటారే గాని ఎందుకు పెట్టరు? వచ్చింది - వాసనొచ్చింది నాకు.

**నట:** పార్వతీ! - ఇందాక లోపలికెళ్లావ్ - పొయ్యి మీద ఏమైనా పడేశావా?

**పార్వ:** గారెలన్నీ ఆయన కిచ్చేశాను కదా! మళ్లీ నూనె మరిగే సరికి ఆలస్యం అవుతుందని కుడుం పడేశాను.

**భైర:** అదే - మినప కుడుం వాసనే అది - ఎలా పసిగట్టాశానో చూశారా! గిన్నె కూడా తెచ్చేశా - మినప కుడుం అంటే పంచ ప్రాణాలు నాకు. నా చిన్నప్పుడు...

**నట:** ఇంకో ఫ్లాష్ బ్యాకా?

**భైర:** మరే! పెళ్లి చూపుల కో ఇంటికెళ్లాం - వాళ్ల మాకేవో లడ్డూలు అవీ పెట్టారు. లోపల్నుంచి కుడుం వాసనొచ్చింది - అంతే వంటింట్లోకి పరుగెత్తి కుడుం తినేశా.

**నట:** ఆ సంబంధం కుడుమై పోయి ఉంటుంది.

**భైర:** అది వేరే విషయమనుకోండి.

**నట:** ఇచ్చేయ్, పార్వతీ, కుడుం ఇచ్చే కు-ము- గారికి.

(పార్వతి లోపలికెళ్లింది)

**భైర:** నన్నేదో కు.ము అన్నారు. ఆ అక్షరాలకి అర్థం?

**నట:** అది కు అంటే కుటుంబ... ము అంటే ముఖ్యులు అని - మా కుటుంబానికి మీరు ముఖ్యులు అని.

**భైర:** ఓహో.... నాకు ఆ గౌరవమిచ్చి ప్రథమ తాంబూలం ఇచ్చారన్న మాట! మహా ఆనందంగా ఉందిస్మండీ!

(పార్వతమ్మ వచ్చింది గిన్నెతో)

**పార్వ:** ఇందండి... ఇంకివాళ పొయ్యి వెలిగిస్తే ఒట్టు.

**భైర:** వంట అయిపోయిందన్నమాట! వస్తానమ్మా... భోం చేయండి త్వరగా.

(భైరవ మూర్తి వెళ్లాడు)

**నట:** ఆయన మీద కోపం ప్రదర్శిస్తావెందుకు పార్వతీ!మన అల్లుళ్లకంటే ఆయన వంద రెట్లు మెరుగు - ఈయన మనం వండిన పదార్థం తింటున్నాడే. - కానీ అల్లుళ్లు పచ్చి మాంసం తింటున్నారు ఆ!

(లైట్స్ ఆఫ్)

### రెండవ అంకం

(లైట్లు వెలిగాయి - అదే ఇల్లు. భైరవమూర్తి ప్రవేశించాడు. )

**భైర:** వస్తోంది - ఏదో వాసనొస్తోంది.

అయ్యా నటరాజు గారూ.. అమ్మా పార్వతమ్మ గారూ.....

(లోపల్నుంచి ఎవరూ రాలేదు.)

అయ్యా! నటరాజుగారూ... నేను కుటుంబ ముఖ్యుణ్ణి - కు-ముని వచ్చేశా...

(బైట నుంచి ఓ వ్యక్తి చేతిలో పెట్టెతో వచ్చాడు. భైరవ మూర్తి వెనక నిలబడి అరిచాడు.)

**భైర:** అమ్మా - నే వచ్చేశా.

(భైరవమూర్తి వెనక నిలబడి అరిచాడు.)

**వ్యక్తి:** నేనూ వచ్చేశా!

(భైరవమూర్తి అదిరి పడ్డాడు.)

**భైర:** ఇలా చెవుల్లో అరవడాలు ఏవండి. ఎవరు మీరు?

వ్యక్తి: మీరెవరు?

భైర: నేను ఈ ఇంటి యజమానిని - మా ఇంటి లోనే నటరాజు గారు అద్దెకుంటున్నారు - ఇప్పుడు చెప్పండి మీరెవరో?

వ్యక్తి: నేను నటరాజు గారి పెద్దల్లుడ్ని - జి. గురుమూర్తిని!

భైర: ఓహోహో! మీరు నటరాజ గారి అల్లుడా ! సంతోషం - ఇలా పిల్లల్ని భయపెట్టడాలు కాకుండా వేరే ఏం చేస్తుంటారు తమరు?

మూర్తి: బ్యాంక్‌లో పని చేస్తున్నాను - దానికి తోడు కవితలు రాస్తుంటాను.

భైర: ఏమిటి ! కవిత్వం రాస్తారా? కవిత్వమంటే మహా ఇష్టం నాకు - కాస్త వినిపిద్దురూ పుణ్యం ఉంటుంది.

మూర్తి: వినిపించ మంటున్నారా? నన్ను కవిత్వం వినిపించమంటున్నారా? ఆహా! ఇది ఎంత సుదినం - ఇన్నాళ్లు నేనెదురైతే చాలు పుంఝాలు తెంపుకుని పారిపోయే ప్రజల్నే చూశాను గానీ ధైర్యంగా ఎదుట నిలబడి నన్ను కవిత్వం వినిపించమనే సాహసవంతుణ్ణి మిమ్మల్నే చూస్తున్నాను. ఇలా కూచోండి చదువుతాను.

భైర: ఫరవాలేదండీ - నిలబడి వింటాను.

మూర్తి: సగమయ్యాక ధన్‌మని పడిపోతారు. నడుము విరుగుతుంది. ఎందుకొచ్చిన అవస్థ కూర్చుని వినండి.

భైర: నేనంత తేలికగా పడేవాణ్ణి కానులేండి - మొండి ఘటాన్ని - వినిపించండి.

మూర్తి: అయితే కాచుకోండి - ఛాలెంజ్.

(భైరవ మూర్తి కూచున్నాడు. మూర్తి జేబులోంచి చిన్న పుస్తకం తీసి చదవటం మొదలు పెట్టాడు.)

మూర్తి: 'తమాషాలు' ఇదీ హెడ్డింగ్. చంద్రుణ్ణి చంద్రుడనే ఎందుకంటారు? ఇంద్రుడంటే బాగుండదు కనుక.

భైర: శభాష్ బాగుంది.

మూర్తి: అమ్మవార్ని అమ్మవారనే ఎందుకంటారు? అత్తగారంటే చెత్తగా ఉండును గనుక! పాలు తెల్లగా ఎందుకుంటాయి? నల్లగా ఉంటే డోకొస్తుంది గనుక!

(భైరవమూర్తిలో కళ తగ్గింది.)

భైర: భాష్... బాగుంది.

మూర్తి: కృష్ణుడు నల్లగానే ఎందుకుంటాడు? తెల్లగా ఉంటే ఆవుల మధ్య కనబడడు కనుక. విష్ణుమూర్తికి నాలుగు చేతులెందుకున్నాయి? ఒకే కాలంలో నాలుగు చోట్ల గోక్కోవడానికి వీలుంటుంది కనుక. శకుని పాచికలే ఎందుకు ఆడతాడు? ఆ రోజుల్లో పేక కనిపెట్టబడలేదు కనక!

(భైరవ మూర్తిలో కంగారు మొదలైంది.)

భైర: ష్... బాగుంది.

మూర్తి: కపిల్‌దేవ్ క్రికెట్ ఎందుకు ఆడ్తాడు? కబడీ అతనికి అంతగా రాదు గనుక! పక్షి చెట్టు మీదే ఎందుకుంటుంది? ఇంత రేటు పెట్టి సిమెంట్, ఇసుక కొనలేదు గనుక! రాయి గట్టిగా ఎందుకుంటుంది? మెత్తగా ఉంటే దాన్ని రాయనరు గనుక! పాలరాయికి ఆ పేరెందుకొచ్చింది? ఆ రాయిని గట్టిగా పిండితే పాలు వస్తాయి గనుక!

(భైరవ మూర్తి కుర్చీలోంచి కింద పడ్డాడు. భయంగా అన్నాడు.)

భైర: బాగుంది.

మూర్తి: నేతి బీరకాయ కా పేరెందుకొచ్చింది? దాన్నిండా నెయ్యి ఉంటుంది గనుక! నువ్వు కూర్చోమంటే కోతెందుకు కూర్చోదు? దానికి తెలుగు భాష తెలీదు గనుక!


అన్ని రంగాలలో దిన దినాభివృద్ధి చెందుచున్న

## విశాఖపట్టణం

పరిసర ప్రాంతాలలో

## ఆగ్రోలాండ్ యూనిట్స్

1. సీజనల్ క్రాప్ లేండ్ యూనిట్ - SCLU

| | |
|---|---|
| ¼ ఎకరా రూ.60,000/- | ½ ఎకరా రూ.1,12,000/- |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషన్ చేసి అభివృద్ధి చేయబడును

**రాబడి** :15% పన్ను లేని వార్షికాదాయం పెట్టుబడి రోజునుంచి

2. టైలర్ మేడ్ లాండ్ యూనిట్ - TMLU

| | |
|---|---|
| ¼ ఎకరా రూ.52,000/- | ½ ఎకరా రూ.99,000/- |

కొబ్బరి, మామిడి, జీడి, జామ, సపోటా, చింత, టేకు మొదలగు వాటిలో మీరు కోరిన మొక్కలు వేయబడును. మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను, అభివృద్ధి చేసి, చెట్లు నాటి 5 సం. ఉచితంగా పెంచబడును.

**రాబడి**: పంట దిగుబడి సమయం నుంచి పన్ను లేని ఆదాయం.

3. ఎకాషియా మాంజియం లేండ్ యూనిట్ - AMLU

| భూమి | పెట్టుబడి | చెట్లు | 10 సం. తరువాత ఆశించిన రాబడి |
|---|---|---|---|
| 1/4 Acre | 56,000 | 50 | 10 లక్షలు |
| 1/2 Acre | 1,06,000 | 100 | 20 లక్షలు |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేసి చెట్లు నాటి 10 సం. ఉచితంగా పెంచబడును.

**HIGLIGHTS**

- మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేయబడును.
- విశాఖ పరిసరాలలో దిన దిన అభివృద్ధితో రేటు పెరుగుదల.
- 100% పన్ను లేని వ్యవసాయ రాబడులు.
- సొమ్ము అవసరమైనపుడు అభివృద్ధిచెందిన ధరలతో అమ్మేఅవకాశము మరియు బదిలీ సౌకర్యము.
- అన్ని ప్లాట్లుకు 30' రోడ్డు సౌకర్యము

SYMBOL OF TRUST & GROWTH

**Srichakra Agrofarms & Finvest (P) ltd.**

H.O. II floor, Ratnaveni Complex, Dwarakanagar First Lane, Visakhapatnam - 530 016, A.P., India. Ph : 595249, 556703

*Associate of* SRI CHAKRA FINANCIAL SERVICES

KADAMBARI / (0891) 543170

# ఒంటిచేతి చప్పట్లు

మొదటి పేజీలు చింపేసుకున్న పుస్తకాలం
ముగింపుకు ఆస్కారంలేని కథనాలం
ఎన్ని కళ్లపెట్టి ఎట్నుంచెటు దేవులాడినా
ఎక్కడ మొదలయ్యామన్నది ఇప్పటికీ ఓ ప్రశ్నే!

చివర్న వున్న ప్రశ్నార్థకాల్ని చెరిపినంత మాత్రాన
ప్రశ్నలే జవాబు లౌతాయనడం ద్రోహం

సూర్యుడి తలమీంచి కిరణాలు వూడిపోయి చాలా కాలమైంది
వాడి తల నిమిరితే యిప్పుడు రాలిపడేది చితికిపోయిన విగ్గుమాత్రమే!
బతకడం ఎట్లాగో నేర్పరా అంటే చంపుకోవడం నేర్పించాడు బద్మాష్
మేకప్ ఛాయ లింకా మిగిలిపోయిన వీడి మొహం చూడు
పగుల్లిచ్చిన గ్లోబులా లేదూ!
చూస్తున్నావా -
గోడమీది విప్లవానికి పాలమీద మొహం మొత్తి
తన నెత్తురు తనే స్ట్రా వేసి పీల్చుకుంటున్న దృశ్యం !
తలుపులన్నీ మూకుమ్మడిగా ధడేల్ భాష మాట్లాడుకున్నాక
పిల్లికూతలు ఫిరంగిమోతలుగా పరిణమించే దృశ్యానికి సాక్షులం
కాగలిగింది మనమే.
కొంచెం నీ చెవుల వెనకున్న షట్టర్లు పైకెత్తు
నా గుండెకూడా లబ్‌డబ్ అని కొట్టుకోవడం వినగలవ్.

★ ★ ★

మాట్లాడుకుందామా
డొల్లలు పగలగొట్టుకుని తలకాయలు బైటపెట్టుకుని
చేతులూ నేలా మాట్లాడుకున్నట్టు పెదాలూ గుండె మాట్లాడుకున్నట్టు
మాట్లాడుకుందామా
ఇప్పుడు ప్రేమ గురించే మాట్లాడి తీరాలన్న నిర్బంధం ఏదీ లేదుకదా
స్నేహపూర్వకంగా చేతులు కలిపి శత్రుత్వం గురించే చర్చించుకుందాం
ఇవ్వాళ కాకుంటే రేపైనా చివరివిందులో కలవాల్సిన వాళ్లం
ఈ కల్లోల సముద్రం మీద ఇట్లా కలుసుకుంటామని అనుకోలేదు కదా.
ముందుగా
సముద్రం కింద ఏదో చెయ్యి దాక్కుని పడవల్ని నడుపుతుందనే
ప్రాథమిక అజ్ఞానం లోంచి బైటపడదాం
సొంత ఇంటికే బానిసలవ్వడం మన సమానార్హత
వక్రీకరణలకు అలవాటు పడ్డ నాలుకల్ని ఎటైనా విసిరేసి
ఎదురీతల్ని తీరం కేసి ఎక్కుపెడదాం

★ ★ ★

అస్సరే...
ఈ మాట్లాడుకోవడం ఏమిటి
తాటాకు కట్టల మధ్య ఇరుక్కుపోయినట్టు!
ఇట్లా మాట్లాడుకోటానికి వేరేవాళ్లున్నారుకదా, వేరే పీఠలున్నాయి కదా!
ఎవరి జుట్టు వాళ్లకు వాపసు యిచ్చేసుకుందాం
మంట పెట్టిపోయిందెవరో మనకు తెలుసు
కాస్సేపు అపార్థాల ట్రిగ్గర్లమీంచి వేళ్లు తీసేద్దాం
ఇన్ని తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నా నే న్నీకు నచ్చానూ అంటే
ఎవళ్లో ఒకళ్లం చచ్చిపోయైనా వుండాలి,
ఏదో అసంబద్ధ నాటకం మధ్య తారసపడైనా వుండాలి
నీ మొండేనికి నా తలను కుట్టుకోవడం
నా ఉరఃపంజరానికి నీ రొమ్ముల్ని బిగించడం పరిష్కాం కాదు
కళ్ల తరాజులో ను వ్వోపక్క నే నోపక్క తూకానికి కూర్చున్నంతసేపు
తూనిక ముల్లు ఏదో ఓ గుండెలో దిగడం ఖాయం
ఎంతకాలమని ఇట్లాపరస్పరం ఛీ ఛీలతో ధ్వాథ్వాలతో కొట్టుకుంటూ....
ఎక్కడ ముగిస్తే ఈ వాక్యం అర్థవంతమౌతుందో చెప్పాల్సింది నువ్వే!
ఒక్కసారి ఆ కొండను చూడు
నేల గర్భం దాల్చినట్టు లేదూ!

పైడి తెరేష్ బాబు

మూర్తి: క్రికెట్ ఆటలో పదకొండు మందే ఎందుకుంటారు? పన్నెండు మంది ఆడితే జనం కొడతారు కనుక! విమానం గాల్లోనే ఎందుకెగురుతుంది? నీటిలో ఈదడం దానికి చేతకాదు కనుక!

(ఏడుస్తూ అన్నాడు.)

భైర: గుంది... గుంది.

మూర్తి: పిల్లలు చిన్నసైజులోనే ఎందుకుంటారు? పెద్దగా ఉంటే వాళ్లని పిల్లలనరు గనుక!

భైర: ఇంత విన్నా నేనింకా చచ్చి పోలేదేమి? నాకింకా చావు రాలేదు కనుక!

మూర్తి: శభాష్ - మీరూ కవే! తమాషాలు అయిపోయినాయి - ఇప్పుడు 'విజ్ఞానవంతుడు' - ఇదే శీర్షిక!

భైర: క్షమించండి సార్! కడుపులో తెముల్తోంది - తెలీక మిమ్మల్ని కవిత్వం వినిపించమన్నాను. నా అజ్ఞానానికి క్షమించండి!

మూర్తి: అలాగే క్షమించేశాను- ఇదొక్కటి విని పారిపోదురు గాని. టైటిల్ విజ్ఞానవంతుడు అని చెప్పాను కదా! ఇందులో గురువు ప్రశ్నకి శిష్యుడు ఎంత జ్ఞానంతో జవాబిస్తాడో వింటే ఆశ్చర్య పోతారు మీరు. వినండి - వినండి.

(భైరవ మూర్తి పారిపోబోయాడు. మూర్తి అతన్ని దొరకబుచ్చుకుని చదవడం ప్రారంభించాడు.)

మూర్తి: మనిషికి కాళ్లెన్ని? రెండు! ముక్కాలి పీటకి కాళ్లెన్ని? - మూడు! జంతువుకి కాళ్లెన్ని? - నాలుగు! చూశారా ఎంత తెలివిగా చెప్పాడో. రెండు, మూడు అనలేదు శిష్యుడు! నాలుగని చెప్పి తన విజ్ఞానాన్ని ప్రదర్శించాడు. మనిషికి చేతులెన్ని? - రెండు; తలలెన్ని? ఒకటి!

మూర్తి: ఇక్కడ చూశారా! శిష్యుణ్ణి బోల్తా కొట్టిద్దామని తలలెన్ని అన్నాడు. అయినా శిష్యుడు తొణక్కుండా బెణక్కుండా ఒకటి అని చెప్పి తన జ్ఞానాన్ని ప్రదర్శించాడు- అదీ కవి చమత్కారం! మనిషికి కళ్లెన్ని? రెండు! చెవులెన్ని? రెండు! నోళ్లెన్ని? ఒకటి! విన్నారా నోళ్లెన్ని అనే గురువు తెలివైన ప్రశ్నకి ఒకటేనని ఢంకాబనాయించి చెప్పి తన జ్ఞానాన్ని ప్రదర్శించాడు శిష్యుడు!

(విదిలించుకుని ఏడుస్తూ కోప్పడ్డాడు)

భైర: నీ పేరు జి. గురుమూర్తి కాదు. జిగురుమూర్తి. ఛ! ముయ్యవయ్య నోరు. మనిషికి చేతులెన్ని, చెవులెన్ని అని అడిగే దిక్కుమాలిన గురువు ఒకడు, కాళ్లు రెండు, నోరొకటి అని చెప్పి చచ్చే దరిద్రపు శిష్యుడొకడు. ఇదో కవిత్వమా? అందులో కవి చమత్కారం ఒకటా! ఇంతకంటే మనిషిని ఏడిపించడానికి వేరే మార్గమేదీ దొరకలేదా మాస్టారూ మీకు! వాసనొచ్చిందని ఇటొచ్చి పొరపాటున కంపులో పడ్డాను - ఇప్పుడు నా ముక్కుకి వాసనే కాదు, నాలికకి రుచి కూడా పోయింది. లోపల్నుంచి మీ అత్తగారు పిలుస్తున్నట్టున్నారు.. వెళ్లి రండి మహాప్రభో వెళ్లండి.

మూర్తి: అత్తయ్యా - పిల్చారా! వస్తున్నా.

(వెళ్లాడు. భైరవమూర్తి గుండె నిండా గాలి పీల్చుకుని బయల్దేరబోయాడు. ఓ వ్యక్తి ఎదురొచ్చాడు.)

భైర: ఎవరు కావాలండీ?

రావ్: మీరెవరు?

భైర: నేనీ ఇంటి యజమానిని - భైరవ మూర్తిని - మీరు?

రావ్: నేనీ ఇంటి అల్లుడిని - నాపేరు బండారు కమలనాథం.

భైర: అలాగా - మీరు రెండో అల్లుడా?

రావ్: ఎగ్జాక్ట్లీ.

భైర: చేతిలో ఆల్బంలా ఉంది. ఏమిటది?

రావ్: ఇదా! చెప్పొద్దు- నే నో ప్రముఖ చిత్ర కారుణ్ణి. ఇవి నేను వేసిన పెయింటింగ్స్ ఆల్బం. మీ కభ్యంతరం లేకపోతే మీరొక్క క్షణం అలా నిలబడండి - మీ బొమ్మ ఫొటో తీసినంత అందంగా వేసి ఇస్తాను.

భైర: అలాగా! వద్దులేండి... ఇప్పుడే పెద్దల్లుడి చేతులో కముకు దెబ్బ తిన్నాను. ప్రాణం జిల్లార్చుకు పోయింది.

రావ్: మూర్తా! అతనో ఫూల్ లేండి - పిచ్చి కవిత్వం చెప్పి ప్రాణం తీస్తాడు - మీరిలా నిలబడండి చెప్తాను.

భైర: ఇదేం ఉచ్చో - తెలీక ఇరుక్కుంటున్నానేమో ఖర్మ.

(ఓ చోట నిలబెట్టాడు. తలని, చేతుల్ని సరైన పొజిషన్స్‌లో అమర్చి ఆల్బంలో నుంచి ఓ కాగితం తీసి గియ్యడం ప్రారంభించాడు. మధ్యలో వచ్చి తలని యాంగిల్ మార్చి వెళ్లి మళ్లీ గీస్తున్నాడు.)

రావ్: చూడండి - అద్భుతంగా వచ్చింది.

(అంటూ చూపించాడు. ఇలా ఉంది.)

భైర: ఓరి నీ పెయింటింగ్ పాతెయ్య! గంట సేపు నిలబెట్టి తల అటూ ఇటూ తిప్పి అజంతా శిల్పంలా నిలబెట్టి తీరా నువు గీసిందిదా నా బొంద!

రావ్: అలా కొట్టి పారెయ్యకండి మరి - పూర్తి బొమ్మ గీయడం ఎంత పనండీ. మామూలు చిత్రకారులు కూడా ఇట్టే గీసి పారేస్తారు. ఇది మోడ్రన్ ఆర్ట్ - ఇది మీ తల వెనుక భాగం - ఇది గియ్యాలంటే కళ కావాలి కళ! ఫరెగ్జాంపుల్ ఇప్పుడు చూపిస్తాను చూడండి అందమైన నెమలి ఈక పెయింటింగ్‌ని.

(ఆల్బం లోంచి ఓ పేపర్ తీసి చూపించాడు.)

భైర: ఇదేమిటి. ఒక్క గీత మాత్రమే ఉందేమిటి?

రావ్: ఇది ఈక మొదలు భాగం! ఇది చూడండి.

భైర: ఏం చూడను నా బొంద - అంతా నలుపే గదా!

రావ్: అదే రాత్రి - ఇది చూడండి..

భైర: తెల్లటి తెలుపు. ఏముందని చూడనక్కడ నా శ్రాద్ధం!

రావ్: అదే పగలు! ఇప్పుడు ఎలకని వెంబడిస్తున్న పిల్లి పెయింటింగ్ చూపిస్తాను చూడండి - ఇది నాకు బహుమతి కూడా వచ్చిన అసాధారణ పెయింటింగ్

(అంటూ ఓ తెల్ల కాగితం చూపించాడు)

భైర: తెల్ల కాగితం చూపిస్తావేమయ్యా - అందులో ఎలికేది?

రావ్: పిల్లి తరుముతూంటే ఎలుక ఊరు కుంటుందా? పారి పోదూ?

భైర: మరైతే పిల్లేది?

రావ్: ఎలిక పారి పోతూంటే పిల్లి ఊరు కుంటుందా? వెంట బడదూ

(ఏడుపు నవ్వుతో అన్నాడు)

భైర: ఆహాహా! ఎంత గొప్ప చిత్రకారులండీ తమరు! ఏడుపొచ్చేస్తోంది నాకు - నా జన్మ ధన్యమై చచ్చింది! ఓ గొప్ప కవి, ఓ ప్రఖ్యాత చిత్రకారుడి బారిన పడ్డాను. మీ పేరు బండారు కమల నాధమా! బంకనాధం అన్న మాట భేషుగ్గా ఉంది! మీ అత్తయ్య గారు పిలుస్తున్నారు లోపలికి వెళ్లండి సార్!

(వెళ్లాడు)

రావ్: వస్తున్నానత్తయ్య గారూ!

భైర: వీళ్లతో వీళ్ల పెళ్లాలెలా వేగుతున్నారో పాపం!

(బయలుదేర బోయాడు - మరో వ్యక్తి భుజాన సంచీతో వచ్చాడు.)

నేనీ ఇంటి యజమానిని - మీరు ఈ ఇంటి మూడో అల్లుడా?

ప్రసా: కరెక్టు - బాగా కనిపెట్టారు - నాపేరు జిగట భలేరావు!

భైర: అలాగా! మీకూ మిగతా ఇద్దరు అల్లుళ్లలా ఏదైనా పిచ్చుందా?

ప్రసా: ఛఛ - నాకూ, వాళ్లకూ పోలిక ఏమిటండి - హస్తి మశకాంతరం - కవిత్వం, చిత్రలేఖనం బొత్తిగా రా వా ఇద్దరికి - వాళ్లది పిచ్చి - కానీ నాది కళ - దైవదత్తమైన కళ.

భైర: ఏమిటది?

ప్రసా: సంగీతం - అపాత మధురమైన సంగీతం. మాది సంగీత విద్వాంసుల వంశం - మా తాతగారు స్వరాన్ని ఆలపిస్తూంటే రాళ్లు కరిగేవట! మా నాన్నగారు అమృత వర్షిణి ఆలపిస్తే వర్షం కురిసేదట! అటువంటి మహనీయులు బిడ్డని నేను. పండిత పుత్రుడిని. మచ్చుకి 'శంకరాభరణం' వినిపిస్తా చూడండి.

(ఓ రాగం తీశాడు)

ప్రసా: ఇప్పుడు ఆనంద భైరవి.

(రాగం తీశాడు)

ప్రసా: ఇక శివరంజని

(రాగం తీశాడు)

ప్రసా: ఇప్పుడు కళ్యాణి

(రాగం తీశాడు)

భైర: అన్ని రాగాలూ ఒకలాగా ఉన్నాయి కదండీ.

ప్రసా: అదే నా స్పెషాలిటి. మిగతా వాళ్లందరూ అజ్ఞానం వలన ఒక్కో రాగాన్ని ఒకో విధంగా పాడుతారు. నేను ఆల్-ఇన్-వన్: ఎప్పుడూ ఒకటే రాగం.


# NORTH INDIA TOURS

| | Frequency | Fare Rs |
|---|---|---|
| 1. Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi | Every Friday | * 2,500 |
| 2. Delhi-Badrinath-Kedarnath-Delhi | Every Mon / Fri | * 1,300 |
| 3. Delhi-Allahabad-Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 2,000 |
| 4. Delhi-Simla-Kulu-Manali-Chandigarh-Delhi | Every Friday | 2,000 |
| 5. Delhi-Agra-Ajmer-Pushkar-Delhi | Mon / Thu | 650 |
| 6. Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi | Tue / Fri | 400 |

Fare includes Dormitory accommodation, Transport & Guide services.
• Veg.South Indian Meals will be served on tour at extra payment. We are running LTC Tours for Central Govt. employees in collaboration with ITDC. All Tours are by Super Deluxe Buses, starting from our New Delhi Office. Contact our Offices at Madras Ph: 564864, Bangalore Ph: 2262633, Hyderabad Ph: 227233 and Vijayawada Ph: 62227 for advance Reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని " అమరావతి / మద్రాస్ " రెస్టారెంట్లలో లభించును.

## SOUTHERN TRAVELS/HOTEL SOUTHERN

Recognised by Dept. of Tourism, Govt. of India, New Delhi.

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

18/2, Arya Samaj Road, W.E.A, Karol Bagh, New Delhi - 110 005. Ph.5739508, 5782932,5724085

A-5, Pavan Palace, Ground Floor. Opp: T.S.R. Complex, Dwarakanagar, Vizag - 530 016. Ph : 545565,541099

SUVARNA

(భైరవ మూర్తి చొక్కాతో కళ్లు తుడుచుకున్నాడు.)

**భైర:** మీరు పండిత పుత్రులన్న మాట - అక్షరాలా నిజం బాబూ! మీ తాత గారు పాడితే రాళ్లు, మీ నాన్నగారు పాడితే మేఘాలు కరిగి పోయేవన్నారు - ఇలా పాడితే ఎందుకు కరగవు బాబూ! నా క్కాస్త పనుంది వస్తాను.

**ప్రసా:** ఆగండాగండి. భీం పలాస్ ఒకటి. కాఫీ ఒకటి విని వెడుదురుగాని.

**భైర:** వద్దులే బాబూ! కాఫీ రాగం వింటే కాఫీ మీద నా మమకారం చచ్చి పోతుంది - భీం పలాస్ విని నేను కరిగి పోతే మా ఇంట్లోకి నడుచు కుంటూ కాకుండా పాకుతూ వెళ్లాలి. వస్తాను బాబూ! తమరి పేరు జిడ్డు భలేరావా? భలే జిడ్డురావు బాబూ!

(వెడుతూ ఆగాడు.)

**భైర:** బాబూ ఒక్క మాట. ఈ ఇంట్లో తమరు ముగ్గురళ్ళుళ్లు ఎన్నాళ్లు ఉంటారు?

**ప్రసా:** ఈ రాత్రికే వెళ్లిపోతాం. ఎందుకలా అడిగారు?

**భైర:** ఏం లేదు బాబూ, రాత్రి దాకా ముక్కుకి గుడ్డ బిగించుకుందామని.

(అని వెళ్లి పోయాడు.)

**ప్రసా:** ఏమిటో పిచ్చి వాడిలా ఉన్నాడు.

(లోపల్నుంచి రావు, మూర్తి వచ్చారు.)

**మూర్తి:** ఊఁ.. నువ్వూ వచ్చావన్నమాట -

**ప్రసాద:** మీరిద్దరూ కూడా వచ్చారా?

**రావ్:** నెవ్వెందుకు వచ్చినట్టు?

**ప్రసా:** ఈ ఇంటికి చిన్నల్లుణ్ణి - ఇక్కడికి వచ్చే హక్కు నాకే ఉంది - ఎప్పుడో పది పన్నెండేళ్ల క్రితం పెళ్లయిన.....

**ప్రసా:** వాళ్ల అత్త వారింటికి రావడానికి సిగ్గు లేదు మీకు?

**రావ్:** ఇదుగో మాట తూలావంటే?

**ప్రసా:** ఏం చేస్తావోయ్?

**రావ్:** పళ్లు రాల గొడతా!

**ప్రసా:** ఏదీ కొట్టు చూద్దాం?

(మీది మీదికి రాబోయాడు.)

**మూర్తి:** ఇదుగో తమ్ముళ్లూ ఆగండి. - ఎవరం వచ్చినా, ఎప్పుడొచ్చినా వచ్చింది ఒక పనిమీదే! మామ గారి పి.ఎఫ్. చేతి కొచ్చింది - అదీ మనం ఊహించినట్టు లక్ష కాదు - రెండు లక్షలని తెలిసింది. దాన్ని మనం పంచుకోక పోతే ఆయన గుటకాయ స్వాహా చేసేస్తాడు. అంచేత ఆ డబ్బు పంపిణీ విషయంలో నే నో సలహా చెప్తా నిటు రండి.

(ముగ్గురూ ఒక చోట మూగారు. మూర్తి రహస్యం చెప్తున్నాడు. బైట నుంచి నటరాజు వచ్చాడు. వాళ్లని గమనించి నిలబడి చూస్తున్నాడు. లోపల్నుంచి పార్వతమ్మ వచ్చింది. నటరాజు మాట్లాడ వద్దని సైగ చేశాడు. పార్వతమ్మ నటరాజు ప్రక్కన నిలబడింది. కొంతసేపు తర్జన భర్జనలయ్యాక-)

**మూర్తి:** ఓ.కె. మీ మాట ప్రకారమే కానిద్దాం. నాకు 65 వేలు, రావ్‌కు 63 వేలు, నీకు 62 వేలు. మొత్తం లక్షా తొంభై వేలు పోతే ఓ పదివేలు ఆ ముసలాడికి వదిలేద్దాం.

(అంతా వెనక్కి చూసి కంగారు పడ్డారు.)

**నట:** వద్దు బాబూ! పది వేలు చాలా ఎక్కువ- ముసలాణ్ణి కదా! బక్క పేగులు అంత హరించు కోలేవు. మీ ముగ్గురూ త లో మూడువేలు తీసుకొని, మాకు ఒక్క వెయ్యి మిగల్చండి చాలు. అదీ ఎందుకో తెల్సా? ముందు మా ఆవిడ పోయిందనుకండి, నేను నాలుగిళ్లలో ముష్టెత్తి దహనం చేయించగలను. కానీ ముందు నేను పోయాననుకోండి- పాపం అభిమానం గల ఆడది అడుక్కోలేదని - నా శవ దహనం కోసం ఒక్క వెయ్యి మిగల్చండి బాబూ!

**మూర్తి:** అలా వద్దులేండి. మళ్లీ లోకం మమ్మల్ని ఆడి పోసుకుంటుంది. - ఆ పది వేలలో ముగ్గురికీ మూడు రెళ్లు ఆరు వేలిచ్చి నాలుగు వేలు మీ రుంచేసుకోండి.

**రావ్:** కరక్ట్ .... ఇది బాగుంది.

**నట:** కృతజ్ఞుణ్ణి బాబూ! రేపు ఉగాది కదా! మీకు కొత్త బట్టలు పెట్టి ఆ డబ్బు సమర్పించుకొంటాను.

**ప్రసా:** డబ్బు రెడీగా ఉంటే ఇప్పుడే ఇచ్చేయండీ వెళ్లి పోతాం.

**పార్వ:** అదేమిటి బాబూ! పండుగనాడు ఉండకుండా వెళ్లిపోతారా?

**నట:** ఊరుకోవే పిచ్చిదానా! వాళ్లు డబ్బు పంచుకోవడానికొచ్చారు తప్ప పండుగ సంబరాన్ని పంచుకోవడానికి వచ్చారనుకుంటున్నావా? పిచ్చీ! వాళ్లు నీ కొడుకులు కాదే, అల్లుళ్లు! అలాగే బాబూ! రాత్రి భోజనాలు చేసిన వెంటనే డబ్బు తీసుకొని వెళ్లి పోదురు గాని, లోపల కెళ్లి స్నానాలు చెయ్యండి - వెళ్లండి బాబూ!

(ముగ్గురూ లోపలి కెళ్లారు.)

**పార్వ:** అదేమిటండీ "అరిచి గీ పెట్టినా వాళ్ల కో పైసా కూడా ఇవ్వను. ఇది నా స్వార్జితం - ఢాంఢూం" అని మొన్న శపథాలు చేశారు. తీరా వాళ్లు రాగానే ఇలా కరిగిపోయారు.

**మూర్తి:** ఏదో క్షణికావేశంలో అలా అనేశాను పార్వతీ! తర్వాత శాంతంగా ఆలోచిస్తే తోచింది - మనం ఇక్కడ మీట నొక్కితే అక్కడ గంట మోగుతుందే. ఈ దౌర్భాగ్యులు మన పిల్లల్ని హింస పెడతారు. ఈ దేశంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, బి.ఎ.తో చదువాపేసి ఉద్యోగంలో చేరడం నేను చేసిన మొదటి తప్పు. ముగ్గు రాడపిల్లల్ని కనడం నే చేసిన రెండో తప్పు. ఈ రెండు తప్పులకీ శిక్ష పడితే నాకు పడాలి తప్ప అన్నెం పున్నెం తెలియని నా బిడ్డలకి కాదనిపించింది. అందుకే వాళ్లడిగినంత డబ్బు ఇచ్చేద్దామన్న నిర్ణాయాని కొచ్చాను. ఏమిటలా చూస్తున్నావ్! నా కే బాధా లేదే! చూడు నవ్వుతున్నాను.

**పార్వ:** లేదు. మీరు ఆనందంతో కాదు, బాధతో నవ్వుతున్నారు.

**నట:** బాధతో నవ్వడం అనేసి ఈ ఏడుపు నవ్వుని చులకన చేయకే! కవులు దీని కో అందమైన పేరు పెట్టారు. ఏమిటో తెల్సా! 'మధ్యతరగతి మందహాసం'.

(లైట్స్ ఆఫ్)

### మూడవ అంకం

(అదే రంగ స్థలం. లోపల నుండి ముగ్గురల్లుళ్లూ తాంబూలాలు వేసుకుంటూ హాల్లో కొచ్చారు - వెనగ్గా నటరాజు, పార్వతమ్మ వచ్చారు.)

**నట:** ఒక్క నిమిషం బాబూ! అలా కూచోండి.

(ముగ్గురూ కూచున్నారు. నటరాజు బీరువా తీసి మూడు ప్యాకెట్స్ తీసి తెస్తూండగా పార్వతమ్మ అతని చేతులు పట్టుకుంది. ఊరుకోమన్నట్లు తలూపాడు నటరాజు.)

**నట:** పెద్దల్లుడు గారూ! ఇదుగో మీ వాటా 67 వేలు, ఇది నీకు బాబూ 65 వేలు, ఇది నీకు 64 వేలు!

(ముగ్గురికీ ఇచ్చాడు.)

**నట:** లెక్క చూసుకోండి బాబూ.

**మూర్తి:** వద్దులేండి మామ గారూ! మీమీద మాకు నమ్మకముంది.

**నట:** థ్యాంక్స్ బాబూ! గౌరవం లేకపోయినా, నమ్మకముంది. అదే పదివేలు- కాదు కాదు ఆరువేలు- నాలుగువేల గౌరవం నా దగ్గర నిల్వ ఉంది కదా!

**రావ్:** ... మేం ఇక బయల్దేరుతాం మామగారూ!

(ఇద్దరు రౌడీల్లా ఉండే వ్యక్తులు గదిలోకి ప్రవేశించారు చేతిలో కర్రలతో)

**ఒకడు:** ఎక్కడికి పోతార్రా!

రెండు: ఆ డబ్బు ఇటిచ్చి వెళ్లండి!

(నటరాజు, పార్వతమ్మ, అల్లుళ్లూ కంగారు పడ్డారు. అల్లుళ్ల పొట్లాలు చొక్కాల్లోకి దోపేశారు.)

నట: ఎ... ఎవరు ఈమరు?

ఒక: మీ ఇల్లు దోచుకోవడానికి వచ్చాం. మీరు లోపల్నుంచి రావడం చూసి ఆ పక్కన దాక్కున్నాం. మ వీళ్లకి డబ్బివ్వడం కళ్లారా చూశాం!

నట: పోలీస్.. పోలీస్...

(ఒకడు కర్రతో నటరాజును కొట్టాడు -)

పార్వ: ఆగండి... ఆయనన్నేం చేయకండి.

(అంది అడ్డు పడుతూ)


రెండు: ఏయ్... డబ్బిటియ్.

మూర్తి: డబ్బా! డబ్బెక్కడిది! కావాలంటే కాస్త కవిత్వం వినిపించి ఆనంద పరుస్తా- 'శవాన్ని శ్మశానంలోనే ఎందుకు కాలుస్తారు? ఇళ్లమధ్య కాలిస్తే కంపు భరించలేం కనుక!'

(దొంగ కోపంగా చూస్తూ పళ్లు కొరికాడు.)

ఇది నచ్చలేదా! పోనీ ఇంకో టైపు వినిపిస్తా.

మూర్తి: రెండొకట్ల రెండు, రెండు రెళ్ల నాలుగు, రెండు మూళ్లారు, రెండు నాలుగు లెనిమిది.




(దొంగ మూర్తిని లాగి కొట్టాడు.)

ఎందుక్కొట్టావ్! ఇప్పుడొచ్చే చాలా కవిత్వాలూ, సినిమా పాటలూ ఇలాగే ఉంటున్నాయ్. దొంగవెధవ్వి... నీకు కవితా హృదయం ఎలా ఉంటుందీ!

రెండు: 'మందార మకరంద మాధుర్యమున దేలు / మధుపంబు పోవునే మదనములకు'- కవిత్వమంటే ఇలా ఉండాలిరా- ఎక్కాలు, గుణింతాలూ కాదు.

ఒక: ఇదిగో తియ్ డబ్బు.

(అడిగాడు ప్రసాద్‌ని)

ప్రసా: నా దగ్గరకూడా డబ్బు లేదు. నేను కూడా అన్నయ్య గారిలా మిమ్మల్ని రంజింప చేస్తా. అంటే చెత్త కవిత్వం కాదు. మంచి సంగీతం వినిపించి - వినండి భూపాల రాగం.

(రాగం తీశాడు - దొంగ ప్రసాద్‌ని లాగి కొట్టాడు.)

ప్రసా: ఎందు కీ సన్మానం?

(దొంగ భూపాల రాగం తీశాడు.)

దొంగ : భూపాలం ఇదిరా - నీ నోటికొచ్చిన పోలీస్ సైరన్ లాంటి కూత కూసి భూపాలమంటావా! కపాలం పగులుతుంది జాగ్రత్త! డబ్బివ్వు.

నట: బాబ్బాబు! నీకు దణ్ణం పెడతాను. అది నా ప్రావిడెంట్ ఫండ్ తాలూకు డబ్బు. నా కూతుళ్ల సుఖం కోసం అల్లుళ్ల కందించాను. ఆ డబ్బు ముట్టుకోకండి. కావాలంటే ఇదిగో నా ఉంగరం తీసుకోండి, నా వాచీ తీస్కోండి, బీరువాలో ఉన్నవన్నీ తీసుకోండి- వాళ్లని మాత్రం వదిలేయండి.

(ఉంగరం, వాచీ బల్ల మీద పెట్టాడు. ఒక దొంగ వాటిని తీసుకుంటూండగా భైరవ మూర్తి వచ్చాడు.)

భైర: వస్తోంది ... వాసనొస్తోంది.

(అంటూ వచ్చి ముగ్గురల్లుళ్లనీ చూసి అది పడ్డాడు)

ఓర్నాయనో! మీరంతా... మీరింకా వెళ్లలేదా?

మూర్తి: వాళ్లు వెళ్లనివ్వలేదు.

భైర: మిమ్మల్నే కంట్రోల్‌లో పెట్టారా? ఎవ రా మహానుభావులు?

(అంటూ వెనక్కి తిరిగిన భైరవ మూర్తిని లాగి కొట్టి కుర్చీకి కట్టేశారు)

భైర: ఇదేమిటి? ఎవరు మీరు? ఎందుకు నన్నిలా కట్టేస్తున్నారు... ఇదిగో...

ఒక: మర్యాదగా డబ్బివ్వండి.

మూర్తి: మామగారూ! ఇంద మీ డబ్బు మీ దగ్గరే ఉంచండి! ఎ.సి. అదీ వచ్చే ఏడాది కొనుక్కుంటా...

రావ్: ఇదీ ఉంచండి... ఫ్రిజ్‌కి నాకేం తొందర లేదు.

ప్రసా: ఇదీ ఉంచండి మామగారూ! మోటర్ సైకిల్ వచ్చే ఏడాది తీస్కుంటా... ఈ ఏడాదికి సైకిల్ చాలు!

మూర్తి: మీరు మా ముగ్గురికీ జమిలిగా రెండు లక్షలు బాకీ ఉన్నారు. వచ్చే ఏడాది వడ్డీతో సహా తీసుకుంటాం!

(ముగ్గురూ నటరాజు కిచ్చేశారు.)

రెండు: మీ మామ మీ కిచ్చిన డబ్బు సరే-ఇప్పుడుమీముగ్గురూ త లో పదివేలు ఇవ్వండి.

మూర్తి: పదివేలా! మాదగ్గ రెక్కడివి? పదిరూపాయ లుంటాయంతే!

దొంగ: మర్యాదగా ఇవ్వకపోయారో, ఈ గదిలో ఉన్న వాళ్ళందరూ సఫా!

(బొడ్లోంచి కత్తి తీశాడు.)

భైర: ఓరినాయనో-కత్తి దూశాడు, ఇచ్చెయ్యండయ్యా బాబు!

రావ్: మీ రూర్కోండి మధ్యన!

భైర: మీకేం నాయనా, మీది సహజ కష్టం, నాది దుష్ట కష్టం. ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుపోయాను. వెధవ ముక్కు- వెధవ ముక్కానీ... ఎంతపని చేశావే!

ప్రసా: మా తల్లితండ్రులమీ దొట్టు. నిజంగా మా దగ్గర డబ్బు లేదు, దొంగగారూ!

ఒక: అయితే మీ రందరూ సఫానే.

పార్వ: బాబూ! నా గాజులిస్తాను తీస్కెళ్లిపొండి. మమ్మల్ని వదిలేయండి.

(గాజులు తీసింది. దొంగ లాక్కున్నాడు.)

రావ్: మమ్మల్ని వదిలేస్తే మావూరెళ్ళి మావగారికి ఆ డబ్బు టి.ఎమ్.ఓ చేస్తాం. మీరు తీసుకుందురుగాని.

రెండు: మిమ్మల్నెవడు నమ్ముతాడయ్యా!

మూర్తి: అంత నమ్మకం లేకపోతే మా అడ్రస్ లిస్తాం తీసుకోండి.

ఒక: చెప్పండి.

(జేబులోంచి పెన్ను, డైరీ తీశాడు. నటరాజుమూర్తి దగ్గరకెళ్లాడు. మెల్లగా)

నట: అసలు పేర్లు, అడ్రస్‌లు చెప్పకండి. తప్పుడు అడ్రస్ లివ్వండి.

మూర్తి: నా పేరు గుర్నాధం, చంద్రంవారివీధి సూర్యారావుపేట, చిత్తూరు.

రావ్ : నాపేరు పైడితల్లి, సూర్యంవారి వీధి, చంద్రారావ్‌పేట, బొబ్బిలి.

ప్రసా: నా పేరు యాదయ్య, సూర్యచంద్రవారి వీధి, చంద్రసూర్యపేట, నార్కెట్ పల్లి.

ఒక: ఈ అడ్రస్సులు కరెక్టేనా?

**మూర్తి:** సెంట్ పర్సెంటు కరెక్టు.

**రెండు:** కరెక్టు కాకపోవాలి... పుచ్చెలెగిరి పోతాయ్

**ఒక:** మేం ఈ ఊరి రౌడీలమే- ఈ ఇంటి మీద కన్నేసి ఉంచుతాం. ఈ అడ్రస్సులు కనక తప్పయ్యాయో మళ్ళీ మీ రీ ఇంటి గడపతొక్కితే క్రైమాకింద నరికి పారేస్తాం జాగ్రత్త.

(దొంగలు వెళ్ళబోతూ ఆగారు.)

**ఒక:** నువ్వెవడివయ్యా. ఎందుకొచ్చావు ఇక్కడికి?

**భైర:** నే నీ ఇంటి యజమానిని బాబూ! నాది వెధవ ముక్కు.ఏదో వాసనొచ్చి వీళ్ళు పిండివంట లేమైనా చేసుకుంటున్నారేమోనని వచ్చాను. నాపేరు భైరవ మూర్తి. నటరాజుగారు నాకు కుబేర ముక్కుందని బిరుదిచ్చి, కు.ము. అని పిలుస్తారు.

**ఒక:** కు.ము.నా అదేంటయ్యా కుక్క ముక్కులాగా!

(భైరవమూర్తి అదిరిపడ్డాడు.)

**భైర:** కుక్కముక్కా? కు.ము అంటే అర్థం ఇదా?

**రెండు:** వాళ్ళు పిండి వంటలు చేసుకుంటే నువ్వు తిని పోదామని వచ్చావా దగుల్బాజీ వెధవా! ఇంకోసారి గడప తొక్కావో కాళ్ళు చేతులు విరిచేసి, చేతులుండాల్సినచోట కాళ్ళు, కాళ్ళుండాల్సిన చోట చేతులు కుట్టేసి పోతాం. ఎలా తింటావో,ఎలా నడుస్తావో చూస్తాం.

**భైర:** ఇంక చచ్చినా పరాయింటి గడప తొక్కను. బాబూ! రేపు ఉగాది పండుగ రోజున అని ఇళ్ళల్లోంచి వాసనలొస్తాయి. అందుకే ఈరాత్రే ఆపరేషన్ చేయించుకుని ముక్కు కోసేయించుకుంటా. నోటితో గాలి పీలుస్తూ జీవిత శేషాన్ని గడుపుతా!

**ఒక:** జాగ్రత్త.

(కట్లు ఊడదీయగానే భైరవమూర్తి పారిపోయాడు. దొంగలు వెళ్ళిపోయారు. మూర్తి, ప్రసాద్, రావ్‌లు పరుగున లోపలికి వెళ్లి సామాన్లు తెచ్చుకున్నారు.)

**మూర్తి:** దొంగ అడ్రస్సులివ్వమని మంచి సలహా ఇచ్చినందుకు చాలా థ్యాంక్స్ మామగారూ!

**ప్రసా:** ఇక జన్మలో మేం మీ ఇంటికి రాం. వస్తే వాళ్ళు మమ్మల్ని పట్టుకుంటారు. పదండి తమ్ముళ్ళూ!

(అంతా పారిపోయారు.)

**పార్వ:** అమ్మో-అమ్మో-ఎంత పని చేశారు దొంగ వెధవల!

(నటరాజు పెద్దగా నవ్వుతున్నాడు.పార్వతి ఆశ్చర్య పోయింది.)

**పార్వ:** అదేమిటండీ... ఆ దరిద్రులు రెండు లక్షల రూపాయలు, నా గాజులు, మీ వాచి, ఉంగరం ఎత్తుకుపోతే, అలా పగలబడి నవ్వుతారేమిటి. పిచ్చిగానీ ఎక్కలేదు గదా!

**నట:** ఆ సొమ్ము, నగలు ఎక్కడికీ పోలేదు పార్వతీ.

**పార్వ:** పోకపోవడ మేమిటండీ? సందేహంలేదు- మీకు మతి చలించింది. కామాక్షమ్మగారూ, లలితమ్మ పిన్నీ....

(అంటూ బైటకి పరుగెత్తబోయింది.)

**నట:** పార్వతీ! ఒక్క నిముషం ఆగు.

(ఆగింది.)

రాఘవా! వెంకటేశ్వరరావ్!

(బైట నుంచి ఇద్దరొచ్చారు.)

**రాఘు:** ఇందమ్మా మీ గాజులు,

**వెంక:** ఇదుగోండి మాష్టారూ డబ్బు.

(పార్వతమ్మ ఆశ్చర్యంగా చూసింది)

**పార్వ:** వీళ్ళు...

**నట:** న న్నెప్పుడూ నాటకాలేస్తారు, నాటకాలేస్తారు అని దెప్పి పొడిచే దానివి. ఆ నాటకాలే ఇప్పుడు మనల్ని కాపాడాయి! ఈ రాఘవ, వెంకటేశ్వరరావ్‌లు గొప్పనటులు. మేమందరం కలసి నాటకాలేస్తాం. మనం డబ్బు నష్టపోకుండా, అల్లుళ్ల మనసు కష్టపెట్టుకోకుండా ఉండటం ఎలాగా అని ఆలోచించి ఆలోచించి మేం ముగ్గురం ఈ ప్లాన్ వేశాం. టోటల్ సక్సెస్!

**పార్వ:** నిజంగా దొంగలేమోననుకుని హడలి చచ్చాను కదండీ!


**నట:** చూడు పార్వతీ! మనం డబ్బు ఇవ్వం పొమ్మంటే అల్లుళ్ళు కూతుళ్ళని నానా బాధలూ పెడతారు. ఈనాటకం ద్వారా మనం ఇచ్చినట్టూ అయింది. మనడబ్బు మనదగ్గరే ఉంది.

**పార్వ:** ఏమైనా అల్లుళ్ళని దోచుకోవడం...

**రాఘు:** వాళ్ళది మాత్రందోపిడీ కాదేమిటమ్మా? మాష్టారికొచ్చిన పి.ఎఫ్. డబ్బంతా దోచుకోవాలనుకోలేదూ! దొంగకి తేలు కుట్టినట్టయిందిప్పుడు. ఇంక వాళ్ళెప్పుడూ గొంతెమ్మ కోర్కెలతో మీ గుమ్మం తొక్కరు.

**నట:** అసలు- వరకట్నం ఇవ్వడమే చట్టరీత్యా నేరం! దానికి తోడు లాంఛనాలు, ప్రతీ పండక్కీ బహుమతులు ఇవ్వడం మరింత ఘోరం- పార్వతీ!

**వెంక:** ప్రతీ మామా ఇలా మేష్టారిలా అల్లుళ్ళకి గుణపాఠం నేర్పితే వారి




ఆట కట్టుందమ్మా.

**నట:** అవునూ మీరు కవిత్వాలు చెప్పడం... రాగాలు తీయడం ఏమిటయ్యా- అదే ఓవరాక్టింగ్. బయట పడిపోతామనిపించి భయపడిపోయాను తెలుసా!

**వెంక:** తప్పు రాగం పాడితే సహించలేకపోయాను మాష్టారూ! సారీ!

**రాఘు:** నాకు కవిత్వ మంటే ప్రాణం కదా! ఆ పిచ్చి కవిత్వాన్ని భరించలేక పోయాన్సార్- సారీ!

**పార్వ:** అవునూ, వీళ్ళు మీ శిష్యులైతే రాగానే మిమ్మల్ని కొట్టారేమిటి?

**నట:** ఆ గిల్లుళ్ళ అల్లుళ్ళని నమ్మించడానికి అ దో ఎత్తే, వెర్రి పార్వతీ!

(ముక్కుకి గుడ్డ కట్టుకుని ఉన్న భైరవ మూర్తి వచ్చాడు. గుడ్డ తప్పించాడు.)

**భైర:** అయితే ఇదంతా నాటకమన్న మాట. దొంగలు, దొరలు, అందరూ ఇక్కడే ఉన్నారు.

హమ్మయ్య! అవునూ, ఏమిటేదో వాసన వస్తోందీ?

(ఆ ప్రశ్నకి అందరూ ఫ్రీజ్ అయ్యారు. )

శుభం